RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు
సంప్రదించండి
7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్   సంపుటి : 2   సంచిక : 146   సోమవారం, మార్చి 24 2025 ,   పేజీలు - 4   వెల : 2/-   https://epaper.manaprajaprathinidhi.com   PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH



# టీటీడీ ఉక్కిరి బిక్కిరి

## తెలంగాణ నేతలు సిఫార్సు లేఖలు..

**తిరుమల :** తిరుమలలో కొలువు తీరిన శ్రీవారి దర్శనానికి తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలను అనుమతించా లని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్య ంలో తొలి రోజే తెలంగాణ ప్రజా ప్రతినిధుల నుంచి సిఫార్సు లేఖలు వెల్లువెత్తాయి. ఆది వారం ఒక్క రోజే.. 90 మంది ప్రజా ప్రతిని ధులు ఈ సిఫార్సు లేఖలను జారీ చేశారు. తెలంగాణ నుంచి 180 మంది ప్రజాప్రతిని ధుల సిఫార్సు లేఖలు స్వీకరించేలా తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వివరాలను నమో దు చేసింది.కూటమి ప్రభుత్వం కొలువు తీరిన అనంతరం తిరుమలలో శ్రీవారి దర్శనానికి తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖను టీటీడీ అనుమతించడం లేదు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలను అనుమతించాలని ఏపీ ప్రభుత్వానికి పలువురు తెలంగాణ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు తర చూ విజ్ఞప్తి చేస్తున్నారు.వీరి విజ్ఞప్తిపై ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు సానుకూ లంగా స్పందించారు. దీంతో శ్రీవారి దర్శనం కోసం తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలను స్వీకరించాలని తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయం తీసుకుంది. సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మార్చి 24వ తేదీ నుంచి తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలను తీసుకుని టీటీడీ దర్శనం కల్పించనుంది. అంటే.. సోమవారం నుంచి ఈ పద్దతి అమల్లోకి రానుంది.అందు లోభాగంగా ఆదివారం అంటే.. మార్చి 23వ తేదీన తెలంగాణ ప్రజా ప్రతినిధుల నుంచి సిఫార్సు లేఖలు స్వీకరిస్తా మని టీటీడీ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు ద్వారా మార్చి 24వ తేదీన స్వామి వారి దర్శనం చేసుకోవాలనుకునే వారు.. ఆ ముందు రోజే.. ఆ సిఫార్సు లేఖలను టీటీడీకి పంపాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలను వారంలో రెండు రోజులు మాత్రమే టీటీడీ అనుమతించనుం ది.ఆదివారం, సోమవారం సిఫార్సు లేఖలను తీసుకుని.. సోమ, మంగళవారాలు స్వామి వారి దర్శనం కల్పించనుంది. రూ.300 ప్రత్యేక దర్శనం విషయంలోనూ ఇదే రూలు వర్తిస్తుంది.తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలతో బుధ, గురువారాల్లో రూ. 300 ప్రత్యేక ప్రవేశ దర్శనం కల్పించనుంది. అది కూడా ఒక ప్రజా ప్రతినిధి ఒక సిఫార్సు లేఖను మాత్రమే అనుమతించనుంది. ఒక లేఖపై ఆరుగురికి మించకుండా శ్రీవారి దర్శనం కల్పించనుంది.

# అమర వీరులకు ప్రధాని మోదీ నివాళి..



**న్యూఢిల్లీ :** భగత్ సింగ్ సుఖ్ దేవ్, రాజ్ గురు. వాళ్ల పేర్లు వింటే చాలు ప్రతి భార తీయుడి గుండె గర్వంతో నిండిపోతుంది. ఈ ముగ్గురూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా భరతమాత కోసం పోరాడిన మహావీరులు. భారతదేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలనే అర్పించారు. అలాంటి త్యాగమూర్తులను ఈ రోజు మన దేశం స్మరించుకుంటుందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. స్వేచ్ఛ, న్యాయ ం కోసం వారు నిర్భయంగా చేసిన కృషి మన ందరికీ స్ఫూర్తి అని ఆయన అన్నారు. ఆ అమ రవీరుల చరిత్రను మననం చేసుకుంటూ వారికి ప్రధాని మోదీ ఘనంగా నివాళులర్పించారు. భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు.. ఈ ముగ్గురూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా భరతమాత కోసం పోరాడిన మహావీరులు. వీరి పేర్లు వింటేనే భారతీయుల రక్తం దేశభక్తితో ఉప్పొంగిపోతుంది. అలాంటి దేశభక్తులను ఉరి తీసిన రోజు నేడే. 23 మార్చి, 1931న అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం వారిని ఉరితీసింది. 17, డిసెంబర్ 1928న బ్రిటన్ అధికారి శాండర్స్‌ను హత్య చేయడం, పార్లమెంట్‌లో బాంబులు వేయడం వంటి కారణాలను చూపి ముగ్గురినీ ఉరితీశారు. ఈ నేపథ్యంలోనే ప్రతి ఏటా ఆ రోజును అమరవీరుల దినోత్సవం (షహీద్ దివస్)గా జరుపుకుంటారు.భారతదేశ స్వాతం త్ర్య పోరాటం కేవలం రాజకీయ పోరాటంతోనే కాదు లక్షలాది మంది విప్లవకారుల ప్రాణ త్యాగాలతోనూ ముడిపడి ఉంది. ఎంతో మంది వీరులు నిస్సంకోచంగా, తృణప్రాయంగా భరత మాత కోసం ప్రాణాలను అర్పించారు. అలాగే భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు సైతం దేశ స్వేచ్ఛ కోసం సంతోషంగా ప్రాణాలను త్యాగం చేశారు. వారి ప్రాణ త్యాగాలతో స్వాతంత్ర పోరాటం మరింతగా విజృంభించింది. వారిని ఉరితీశారని తెలుసుకున్న ప్రతి భారతీయుడూ కథం తొక్కాడు. లక్షలు, కోట్లుగా రోడ్లపైకి వచ్చి ఆందోళకు దిగారు. ఎట్టకేలకు బ్రిటీష్ సామ్రా జ్య మెడలు వంచి దేశానికి విముక్తి కల్పిం చారు. భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల బలి దానం దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య పోరాటాన్ని మరింత తీవ్రతరం చేసింది. భారత్ విముక్తికి బాటలు వేసింది.

## పోరాడి ఓడిన రాజస్తాన్.. తొలి మ్యాచ్‌లో

# హైదరాబాద్‌దే విజయం




**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో క్రికెట్ ప్రేమికులకు అసలు సిసలైన క్రికెట్ మజా అందింది. ఇరు జట్ల బ్యాటర్లు బౌండరీల వర్షం కురిపించి అభిమానులను అలరించారు. హైదరాబాద్ నిర్దేశించిన భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో రాజస్తాన్ బ్యాటర్లు కూడా ధీటుగానే స్పందించారు. అయితే వారి పోరాటం సరిపోలేదు. దీంతో హైదరాబాద్ చేతిలో రాజస్తాన్ జట్టు 45 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 242 పరుగులు మాత్రమే చేయగలిగింది.టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న రాజస్తాన్ జట్టుకు హైదరాబాద్ బ్యాటర్లు చుక్కలు చూపించారు. ముఖ్యంగా ఇషాన్ కిషన్ (47 బంతుల్లో 4 సిక్సులు, 9 ఫోర్లతో 100) మెరుపు శతకంతో తన సత్తా చాటాడు. ఐపీఎల్‌లో తొలి సెంచరీ చేశాడు. ట్రావిస్ హెడ్ (31 బంతుల్లో 3 సిక్స్‌లు, 9 ఫోర్లతో 67) అద్భుత ఆరంభాన్ని అందించాడు. అందరూ సమష్టిగా రాణించడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 279 పరుగులు చేసింది. రాజస్తాన్ బౌలర్లు అందరూ ధారాళంగా పరుగులు సమర్పించుకున్నారు.

అందరూ ఓవర్‌కు దాదాపు 10 పరుగులు ఇచ్చారు. తీక్షణ రెండు వికెట్లు దక్కించుకున్నాడు. దేశ్‌పాండే మూడు వికెట్లు తీశాడు. సందీప్ ఒక వికెట్ దక్కించుకున్నాడు.287 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్తాన్‌కు మంచి ఆరంభం దక్కలేదు. 50 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో ధ్రువ్ జురెల్ (35 బంతుల్లో 6 సిక్స్‌లు, 5 ఫోర్లతో 70), సంజూ శాంసన్ (37 బంతుల్లో 4 సిక్స్‌లు, 7 ఫోర్లతో 66) విజయంపై ఆశలు రేకెత్తించారు. వారు అవుటైన తర్వాత విజయంపై ఆశలు సన్నగిల్లాయి. అయితే చివర్లో హెట్ మేయర్ (23 బంతుల్లో 42), శుభమ్ దూబే (11 బంతుల్లో 34) పోరాడారు. కానీ అప్పటికే సాధించాల్సిన రన్‌రేట్ పెరిగిపోవడంతో రాజస్తాన్ టీమ్‌కు ఓటమి తప్పలేదు. హైదరాబాద్ బౌలర్లలో హర్షల్ పటేల్, సిమర్జీత్ సింగ్ రెండేసి వికెట్లు పడగొట్టారు. షమీ, ఆడమ్ జంపా ఒక్కో వికెట్ తీశారు.

# ఎస్ఎల్‌బీసీలో 31వ రోజుకు చేరుకున్న రెస్క్యూ ఆపరేషన్..

## సహాయక చర్యల్లో పురోగతి



**అచ్చంపేట :** దోమలపెంట ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగు తున్నాయి. రెస్క్యూ ఆపరేషన్ ఆదివారం 31వ రోజుకు చేరుకున్నది. టన్నెల్ ఆఫీస్ వద్ద జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఉన్నతాధికారులతో టన్నెల్ లోపల చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ డీ-1, డీ-2 ప్రదేశాల్లో మట్టి తవ్వకాలు, డి-వాటరింగ్‌ను బయటకు పంపే ప్రక్రియ వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రమాద ప్రదేశాన్ని మినహాయించి మిగిలిన ప్రాంతాల్లో సహాయక చర్యలు పూర్తి స్థాయిలో కొనసాగుతున్నాయని వివరించారు. సంఘటన జరిగిన నాటి నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ, దక్షిణ మధ్య రైల్వే బృందాలు ప్రతికూల పరిస్థితుల్లో 24 గంటల పాటు శ్రమిస్తున్నాయని వెల్లడించారు. సహాయక చర్యల్లో పురోగతి : టన్నెల్ బోరింగ్ మెషిన్ (టీబీఎం) కత్తిరించిన భాగాలను తొల గిస్తూ, వాటర్ జెట్ ద్వారా బురదను తొలగి స్తున్నారు. ఎస్కవేటర్ల ద్వారా మట్టిని కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటకు తరలిస్తున్నారు. ప్రమాద ప్రదేశం వరకు విద్యుత్, వెంటిలేషన్ పునరు ద్ధరణ పూర్తయిందని జిల్లా కలెక్టర్ వెల్లడిం చారు. సహాయక బృందాలకు అవసరమైన వసతులు, ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.



## భద్రతా దళాల వాహనాన్ని పేల్చేసి..ఆపై కాల్పులు జరిపిన మావోయిస్టులు

**ఛత్తీస్‌గఢ్ :** బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు మరోసారి ఉగ్రరూపం దాల్చారు. ఈ క్రమంలోనే పోలీసుల భద్రతా సిబ్బంధి వాహనాన్ని మందు పాతరతో పేల్చేశారు. ఈ దాడిలో నలుగురు సైనికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన సైనికులను వెంటనే బీజాపూర్ జిల్లా ఆసుపత్రికి తరలిం చారు. ఈ ఘటన భూపాలపట్టణం జాతీయ రహదారిపై, గొర్ల నల్ల సమీపంలో చోటు చేసుకుంది. పేలుడు జరిగిన వెంటనే, మావో యిస్టులు సైనికులపై కాల్పులు జరిపారు. దీంతో ఆ ప్రాంతంలో ఇరు వర్గాల మధ్య కాల్పులు జరిగాయి.

## కాంగ్రెస్ పెట్టే బాధలు భరించలేక అందరూ కేసీఆర్‌ను గుర్తుచేసుకుంటున్నరు

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్ :** బీఆర్ఎస్ పార్టీ 24 ఏళ్లు పూర్తిచేసుకుని 25వ ఏడులోకి అడుగుపెట్టబోతున్నదని, ఈ సందర్భంగా రాష్ట్రంలో పరిస్థితి గురించి చెప్పుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఏ మూలకు పోయి ఏ రైతును పలుకరించినా గుడ్లల్లకెల్లి నీళ్లు దిరుగుతున్నయని, బాధపడుతున్నరని చెప్పారు. కేసీఆర్ ఉన్నప్పుడే బాగుండనని, ఇప్పుడు బతుకులు అన్యాయమై పోతున్నయని చెబుతున్నరని తెలిపారు.రైతులే కాదు రాష్ట్రవ్యాప్తంగా ఎవరిని పలుకరించినా బాధ వ్యక్తం చేస్తున్నరని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ పెట్టే బాధలు చూసి ఇప్పుడు అందరికీ కేసీఆర్ గుర్తుకొస్తున్నరని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతుబంధుకు రాంరాం చెప్తరని కేసీఆర్ ముందే చెప్పారుని, అయినా వినిపించుకోలేదని అన్నారు. కాంగ్రెసోళ్లు ఇందిరమ్మ రాజ్యం తెస్తమని చెప్పినా ఓట్లేసింద్రని, ఇందిరమ్మ రాజ్యమంటే ఎమర్జెన్సీ రాజ్యమనే సంగతి మర్చిపోయినట్టున్నరని వ్యాఖ్యానించారు.ఒక్కటి మాత్రం వాస్తవమని ప్రజలకు ఏ కష్టమొచ్చినా, ఏ దుఃఖమొచ్చినా గుర్తుకొస్తున్నది కేసీఆరేనని కేటీఆర్ అన్నారు. ఆటోడ్రైవర్లు కేసీఆర్‌ను గుర్తుచేసుకుంటున్నరని చెప్పారు. ఉద్యోగులు కేసీఆర్ పెంచిన జీతాలను యాదిజేసుకుంటున్నరని తెలిపారు. నిరుద్యోగులు కేసీఆర్‌ను గుర్తుచేసుకుంటున్నరని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటేసినందుకు తప్పైపోయిందని చెప్తున్నరని వెల్లడించారు. రాష్ట్రంలోని ప్రతిబిడ్డ మళ్లీ ఓట్లు ఎప్పుడొస్తయా, గులాబీ జెండాకు ఎప్పుడు పట్టం కడుదామా అని ఎదురుచూస్తున్నరని చెప్పారు.

## స్వాతంత్ర్య సమర వీరులకు సీఎం చంద్రబాబు నివాళి




**అమరావతి :** భారతజాతికి స్వేచ్ఛా జీవితాన్ని ప్రసాదించడానికి 23 ఏళ్ల వయసులోనే వీరోచిత పోరాటలు చేసి.. యువ హృదయాలపై చెరగని ముద్ర వేసిన స్వాతంత్ర్య సమర వీరులు భగత్ సింగ్ , రాజ్ గురు , సుఖ్ దేవ్ లు ఉరికంబం ఎక్కి ప్రాణత్యాగం చేసిన షహీద్ దివాస్ సందర్భంగా ఆ అమరవీరుల చరిత్రను మననం చేసుకుంటూ వారి సంస్మృతికి నివాళులర్పిద్దామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు.

## దేశ జీడీపీకి, డీలిమిటేషన్ కు ఏం సంబంధం? బండి సంజయ్

**కరీంనగర్ -** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే, ఆప్, సీపీఎం పార్టీలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. లిక్కర్ దొంగలంతా ఒకే చోట సమావేశమై డీలిమిటేషన్ పేరుతో డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. ' కరీంనగర్ లోని శుభం గార్డెన్ లో తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వ ర్యంలో ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అం జిరెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బండి సం జయ్ హాజరై ప్రసంగించారుస్టాలిన్ ప్రభు త్వం రూ.వెయ్యి కోట్ల లిక్కర్ స్కాం చేసింది. కేరళలోనూ లిక్కర్ స్కాం బయటపడింది. ఆప్, బీఆర్ఎస్ నేతలు ఆల్రెడీ లిక్కర్ స్కాం చేసి జైలుకు పోయింది. వీళ్లంతా కలిసి డీలి మిటేషన్ పేరుతో డ్రామాలాడుతూ మోదీ ప్రభుత్వంపై విషం కక్కడమే పనిగా పెట్టు కున్నారు"అని దుయ్యబట్టారు. వాళ్లంతా దేశ జీడీపీకి, పార్లమెంట్ లో ప్రాతినిధ్యానికి లింకు పెట్టడంపై మండిపడ్డారు.



# సైకిల్ మీద వచ్చి బస్సులో వెళ్లిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మన ప్రజా ప్రతి నిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట 23 మార్చ్:**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ నుండి రామాయంపేట బస్టాండ్ వరకు సైకిల్ పై వెళ్లి రామయంపేట బస్టాండ్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం అక్కడి నుండి తిరుగు ప్రయాణంలో ఆర్టీసీ బస్సులో మెదక్ చేరుకున్నారు.. రామాయంపేట బస్టాండ్ లో శుభ్రత కు సంబంధించి ఆర్టీసీ డిఎంకు పలు సూచన చేశారు.ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తూ మహాలక్ష్మి పథకం గురించి మహిళలను అడిగి ఆరా తీశారు. ఆర్టీసీ బస్టాండ్లను ఆధునికరించి బస్టాండ్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వము ముందుకు వస్తుందని అందులో భాగంగానే మెదక్,రామాయంపేట బస్టాండ్ ను సందర్శించడం జరిగిందన్నారు.

## ఎంపీ రఘునందన్ రావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రంగుల శంకర్ నేత



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :**తెలంగాణ ప్రజా గొంతుక మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘు నందన్ రావు మాధవనిని అన్నకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ. రంగుల శంకర్ మాట్లాడుతూ మీరు ఆయురా రోగ్యాలతో సంతోషంగా ఉండా లని రాజకీయంగా ఇంకా మీరు ఎంతో ఉన్నత స్థాయి పొందాల ని కోరుకుంటూనను.రంగుల శంకర్ నేత రాష్ట్ర అధికార ప్రతినిధి బిజెపి ఓబీసీ మోర్చా.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి




**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ ఉప్పల్ :**ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ నోమా బస్టాప్ దగ్గర స్వర్గీయ శ్రీమతి ముస్కె సరస్వతి యాదవ్ గార్ఙ్ఞపకార్థం ,దాతలు ముస్కె రాములు యాదవ్ వారి కుటుంబ సభ్యులు ఏర్పాటుచేసిన చలివేంద్రం ను ఎమ్మెల్యే ప్రారంబించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎండల తీవ్రత రోజురోజుకూ పెరిగిపోతున్నదని.నిత్యం పరిసర ప్రాంతాలనుంచి నుంచి వివిధ పనుల కోసం ప్రజలు వస్తుంటారని,వారి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు చలివేంద్రం ఏర్పాటు అభినందనీయమని, బాటసారులు దాహార్తిని తీర్చేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ,హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ ప్రభుదాస్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్ ,అల్లాడి కృష్ణ యాదవ్ తదితరులు పాల్గోన్నారు.

## శ్రీ స్వయంభు కాలబైరవ స్వామి ప్రత్యేక పూజలు పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ ఉప్పల్ :**ఉప్పల్ హెచ్ఎండిఏ భగాయిత్ నందు శ్రీ స్వయంభు కాలబైరవ స్వామి దేవాలయం లో హెూమము, అభిషేకము, విశేష పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమములో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , ఎల్ బి నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు పై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు ఆయన అవగాహన లేని కి నిదర్శనం: తెదేపా నేత బొంతు శ్రీనివాసరావు

**సత్తుపల్లి మన ప్రజా ప్రతినిధి న్యూస్ మార్చ్ 23 :**కూటమి వల్లనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాడు అంటూ తెలంగాణలోని ప్రధాన ప్రతిపక్ష నేత, గజ్వేల్ ఎమ్మెల్యే, భారత రాష్ట్ర సమితి అధినేత కేసిఆర్ చేసిన వ్యాఖ్యలు ఆయన అవగాహన లేమికి నిదర్శనమని ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బొంతు శ్రీనివాసరావు, సత్తుపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బండారు చిన్నబాబు ,కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వరరావు, జిల్లా బీసీ సంఘం నాయకులు కోట సత్యనారాయణ ,జిల్లా తెలుగు యువశక్తి నాయకులు మోరంపూడి రవిలు మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు .151 సీట్లున్న వైయస్ జగన్ అవినీతి



అరాచక నిర్బంధ నియంతృత్వ పాలనలో కేసీఆర్ ను అనుసరించడం వల్లనే నేడు ప్రతిపక్ష హెూదా కూడా రాక అసెంబ్లీకి డుమ్మా కొడుతున్నాడని, తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్ష హెూదా ఉన్న కేసీఆర్ కూడా అసెంబ్లీకి రాకుండా ఫామ్ హౌస్ కు పరిమితం అవుతున్నారని వారు సున్నితంగా విమర్శించారు .పొత్తులతోనే కెసిఆర్ ఈ స్థాయికి వచ్చిన సంగతి మరిచిపోతే ఎట్లాగని వారు ప్రశ్నించారు. రెండు తెలుగు రాష్ట్రాలను విధ్వంసం చేసిన కేసీఆర్ జగన్ లు ఎప్పటికీ అధికారంలోకి రాలేరన్న సంగతి అక్షరాల నిజమని వారు నొక్కి వక్కాణించారు.

# లంచగొండులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టిన వెంటనే చర్యలు తీసుకునే చట్టం అవసరం రవి రాజ్ రాథోడ్

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :**భ్రష్టాచారాన్ని నిర్మూలించేందుకు దేశవ్యాప్తంగా పలు చట్టాలు ఉన్నా, అవి అమలులో తీవ్రమైన లోపాలున్నాయని నేషనల్ బంజారా మిషన్ ఇండియా నేత, మెద్చల్-మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు రవి రాజ్ రాథోడ్ అభిప్రాయపడ్డారు. లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికినవారిపై నిర్దిష్ట సమయంలోనే శిక్ష విధించేలా కొత్త చట్టాన్ని ప్రవేశపెట్టాలని ఆయన కోరారు.ప్రస్తుత పరిస్థితి: ప్రస్తుతం అవినీతిపై ఉన్న చట్టాల ప్రకారం, లంచం తీసుకుంటూ పట్టుబడిన వ్యక్తిపై విచారణ జరిపి, కోర్టులో కేసు నడిపి, దోషిగా తేలితే శిక్ష వేస్తారు. కానీ ఈ ప్రక్రియ సంవత్సరాల తరబడి కొనసాగుతుండటంతో దోషులకు శిక్ష పడే అవకాశాలు తగ్గిపోతున్నాయి.పైగా, రాజకీయ ఒత్తిళ్లు, అధికార దుర్వినియోగం,న్యాయ వ్యవస్థలో జాప్యం వల్ల లంచగొండులు తప్పించుకుంటున్న పరిస్థితి ఉంది.కొత్త చట్టం ఎలా ఉండాలి?

1. తక్షణ చర్యలు: లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడినవారిని 24 గంటల్లోపు సస్పెండ్ చేసి, 30 రోజుల్లోపు విచారణ పూర్తి చేయాలి.



2. వేగవంతమైన న్యాయ ప్రక్రియ: ప్రత్యేక న్యాయస్థానాలను ఏర్పాటు చేసి, ఆరు నెలలలోపు తుది తీర్పు చెప్పేలా చూడాలి.
3. ధ్రువీకరించిన కేసుల్లో తక్షణ శిక్ష: ధృవీకరించిన కేసుల్లో కనీసం 10 ఏళ్ల జైలుశిక్ష, ఆస్తుల స్వాధీనం వంటి కఠిన చర్యలు తీసుకోవాలి.
4.ప్రభుత్వ ఉద్యోగులపై మరింత కఠిన చర్యలు:లంచం తీసుకున్న ప్రభుత్వ ఉద్యోగిని సర్వీసు నుంచి తొలగించడంతో పాటు, భవిష్యత్తులో ఏ ఉద్యోగానికీ అర్హుడు కాకుండా చేయాలి.

భవిష్యత్‌లోమార్పులు:

ఈ చట్టం అమలులోకి వస్తే, భ్రష్టాచారా నికి చెక్ పెట్టడమే కాకుండా, ప్రజల న్యాయ పరిరక్షణకు కూడా తోడ్పడుతుంది. లంచగొండులకు మద్దతుగా నిలిచే అధికార యంత్రాంగంపై భయభ్రాంతి ఏర్పడుతుంది. భవిష్యత్ లో అవినీతిని నిర్మూలించాలంటే, రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన వారిపై తక్షణమే చర్యలు తీసుకునేలా చట్టాలు రూపొందించాలి" అని రవి రాజ్ రాథోడ్ అన్నారు.ప్రభుత్వాలు ఈ విషయాన్ని అత్యంత ప్రాముఖ్యతతో పరిగణించి, కొత్త చట్టాన్ని ప్రవేశపెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# భగత్ సింగ్ ఆశయ స్ఫూర్తిని కొనసాగిద్దాం..

**కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్.**

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ**

**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 23:**దేశం కోసం దేశ స్వతంత్రం కోసం చిన్నతనంలోనే ఉరితాడును ముద్దాడిన విప్లవ యోధుడు యువకిశోరం భగత్ సింగ్ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా ఉండాలని ఆయన చూపిన మార్గం ప్రపంచానికి ఆదర్శంగా ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ అన్నారు .భగత్ సింగ్ 94వ వర్థంతి సందర్భంగా భగత్ సింగ్ విగ్రహ నిర్మాణ కమిటీ కన్వీనర్ దండు ఆదినారాయణ ఆధ్వర్యంలో సత్తుపల్లిలో భగత్ సింగ్ విగ్రహం దగ్గర భగత్ సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 200 సంవత్సరాలు దేశాన్ని పరిపాలించిన బ్రిటిష్ వాళ్ళను వెళ్ళగొట్టి దేశానికి స్వతంత్రం కోసం తన ప్రాణాలను తృణపాయంగా అర్పించిన విప్లవ యోధుడని నేడు దేశంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య రక్షణ కోసం



రాజ్యాంగ రక్షణ కోసం మరో స్వతంత్ర ఉద్యమానికి సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దో మా ఆనందబాబు కాంగ్రెస్ సీనియర్ నాయకు లు చల్లగల నరసింహారావుబీసీ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ సిపిఐ టౌన్ కార్యదర్శి నిమ్మటూరు రామకృష్ణ సిపిఐ మండల కార్యదర్శి తడికమల్ల యోబు మహిళా సమాఖ్య డివిజన్ కార్యదర్శి ఎస్కే రంజాన్ బి యువజన సమాఖ్య కన్వీనర్ ఎస్ కే హమీద్ కో కన్వీనర్ బి అజయ్ నరేందర్ రెడ్డి రజక సంఘం సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు విరివాడ నాగభూషణం ఎస్కే మైబు కూలిట్ వెంకటేశ్వర ఖమ్మంపాడు సత్యనారాయణ యువకులు విద్యార్థు లు పాల్గొన్నారు

## ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ!






**కల్లూరు,మార్చి23, మన ప్రజా ప్రతినిధి న్యూస్:-** కల్లూరు మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రక్కన ఉన్న ఫౌండ్రి యజమాని సొంటి రాంబాబు మజ్జిగ పంపిణీ చేశారు.వేసవి కాలంలో వడదెబ్బ కు ప్రయాణికులు గురి కాకుండా వుండాలనే సంకల్పంతో ఆదివారం కల్లూరు బస్టాండ్‌లో ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయగా సత్తుపల్లి ఆర్ టి సి డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి, సిబ్బంది కిన్నెర ఆనంద్‌లు రాంబాబును అభినందించారు. సేవ చేసే దృక్పథం మంచి అలవాటన్నారు. ప్రయాణికులు పాల్గొన్నారు.

## నేటి యువత భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకోవాలి: సీపీఎం!

**సత్తుపల్లి,మార్చి23, మన ప్రజాప్రతి నిధి న్యూస్:-**భగత్ సింగ్ ఆశయాలు సాధిస్తాం అని సీపీఎం జిల్లా కమిటి సభ్యులు మోరంపూడి పాండురంగారావు అన్నారు.ఆదివారం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు అధ్యక్షతన సీపీఎం కార్యాలయంలో జరిగిన భగత్ సింగ్ 94 వ వర్ధంతి సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు.ముందుగా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.నేటి యువత సింగ్‌ను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. భాస్కర్,రమేష్ హమాలీ కార్మికులు పాల్గొన్నారు.



## ఆశా వర్కర్స్ ను అరెస్టు చేసిన పోలీసులు



**వేంసూరు,మార్చి23,మన ప్రజాప్రతినిధి న్యూస్:-** వేంసూరు మండల ఆశా వర్కర్స్ ను,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్ ను సోమవారం హైదారాబాద్ లోని కోటి సెంటర్ లో గల వైద్య ఆరోగ్య శాఖ రాష్ట్ర కమిష్ణరేట్ వద్ద జరగనున్న మహాధర్నా కు వెళ్లకుండా ఆదివారం ముందస్తు అరెస్టు వేంసూరు పోలీసులు చేశారు.అరెస్టయిన వారిలో అరుణ,హిమాంజలి, సువార్త,హేమలత తదితరులు వున్నారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి భాజపా కృషి

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 23:**గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి భాజపా ప్రభుత్వం కృషి చేస్తుందని బీజేపీ జిల్లా నాయకులు రాజగారి రాజగౌడ్ అన్నారు రాయపోల్ మండలం లోని వడ్డేపల్లి గ్రామంలో ఎన్ఆర్ ఈజీఎస్ ద్వారా మంజురైన 10 లక్షల రూపాయల సీసీ రోడ్ల నిర్మాణ పనులను వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ మెదక్ ఎంపీ రఘునందన్ రావ్ సహకారంతో సిసి రోడ్డు పనులకు నిధులు మంజూరు చేశారని తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణంతో గ్రామీణ ప్రాంతాల రూపురేఖల్లో మార్పు వస్తుందన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి గ్రామస్తుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో కాస కుమార్, మహేష్,గంగిరెడ్డి ముత్యం, శంకరయ్య, బోనగిరి చందు, గుమ్మడి శంకరయ్య, నుచ్చు రాజు తదితరులు ఉన్నారు.



## పశువులను మేపుతూ గుండెపోటుతో రైతు మృతి



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :**వరి పొలంలోని గుండెపోటుతో రైతు మృతి చెందాడు. ఈ ఘటన ఆదివారం దుద్దెడ గ్రామంలో జరిగింది. రైతులు మరియు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. దుద్దెడ గ్రామానికి చెందిన రైతు శివాజీ గారి భూమయ్య 76 తన వ్యవసాయ పొలంలో రోజు మాదిరిగానే ఉదయం 9: 30 గంటల సమయంలో పశువులు మేపుకుంటూ అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో కుప్పకూలి అక్కడే మృతి చెందాడు. గమనించిన పక్క పొలం రైతు కుసుంబ శ్రీనివాస్ వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం



**మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 23 మార్చ్:**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008-09 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలకు చేరుకొని తరగతి గదిలో కూర్చొని పరిసరాలు తిరుగుతూ అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకొని, ఒకరి నొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.దాదాపు 16 సంవత్సరాల తరువాత అందరూ ఒకే చోట కలుసుకోవడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని, నాటి చదువు నేర్పిన గురువుల వల్లే నేడు వివిధ స్థాయిలో స్థిరడ్డామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాజ హితాన్ని కాంక్షించే కవిత్వం



**మనప్రజాప్రతినిధి//సిద్దిపేట :**ప్రముఖ కవి,రచయిత,సాహితీ విమర్శకులు,తెలుగు ఉపన్యాసకులు అయిన డా.ఎస్.ఎస్.రాజు.రచించిన"వెల్లి రావయ్య శుభకరా వేద్కమీర"త్రిశతి ఆవిష్కరణ. .సిద్దిపేట జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి శ్రీ.కే.రవీందర్ రెడ్డి చేతుల మీదుగా సిద్దిపేట స్పాట్ వాల్యుయేషన్ క్యాంప్‌లో జరిగింది."సమాజ హితాన్ని కాంక్షించే కవిత్వం కలకాలం నిలిచి ఉంటుందని,అట్లాంటి కవిత్వాన్ని తెలుగు ఉపన్యాసకులు వ్రాయాలని"డి.ఐ.ఇ.వో సూచించారు ఈ కార్యక్రమంలో ఏ.సి.వో.జనరల్ . సత్యనారాయణ రెడ్డి,జనరల్ చెన్నూరి శ్రీనివాస్, ఏ .సి. వో వాల్యుయేషన్ దేవస్వామి,గంగాధర్,కోడింగ్ అధికారి..శ్రీనివాస్...రాజమౌళి,సుమన్,శ్రీలీల, వెంకటేష్, చంద్రమోహన్,కనక చంద్రం,దరిపల్లి నగేష్ ...తదితరులు పాల్గొన్నారు

## పురుగుల మందు తాగి యువకుడు మృతి



**మద్దూర్, మార్చి 23 ప్రజా ప్రతినిధి :**పురుగుల మందు తాగి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని గోకుల్ నగర్ గ్రామంలో చోటుచేసుకుంది ఇందుకు సంబంధించిన వివరాలు ఎస్ఐ విజయ్ కుమార్ కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని గోకుల్ నగర్ గ్రామానికి చెందిన కావలి సాయికుమార్ ఈనెల 17వ తేదీ రోజు తండ్రి మందలించడంతో క్షణికావేశంలో పురుగుల మందు తాగడం వలన చికిత్స పొందుతూ ఆదివారం రోజు మృతి చెందినట్లు ఎస్సై వివరించారు ఈ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారుం

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్న మద్దూర్ పోలీసులు



**మద్దూర్ మార్చి 23 ప్రజా ప్రతినిధి :**నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని లింగల్ చెడు వాగు నుంచి శనివారం రోజు రాత్రి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ను మద్దూరు పోలీసులు పట్టుకున్నారు ఎందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఎక్కడ మేడం గ్రామానికి చెందిన బాలవర్ధన్ అనే వ్యక్తి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా మద్దూరు పోలీసులు నిగా పెట్టి పట్టుకున్నారు అనంతరం అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ వివరించారు.

## "కార్డన్ & సెర్చ్" ఆపరేషన్ నిర్వహించిన ఎం.ఆర్ పల్లి పోలీస్లు

**అనుమానిత వ్యక్తుల తనిఖీ, వాహనాలు పరిశీల**
**నేరచరిత్ర ఉన్న వ్యక్తుల పైన నిఘా**
**ప్రజల భద్రతే పోలీసుల కర్తవ్యం**





**మనప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా:**తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ ఎం ఆర్ పల్లి పరిధిలో తనిఖీలు నిర్వహించిన పోలీసులు. తిరుపతి జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు, డి.ఎస్.పి బేతపూడి ప్రసాద్ రావు వారి సూచనల మేరకు,తిరుపతి రూరల్ మండలం మల్లం గుంట పంచాయతీలో వెంకటాద్రి అపార్ట్మెంట్ కాలనీలో 22 రెండవ తారీకున ఉదయం 5:00 గంటలకు "కార్డన్ & సెర్చ్" ఆపరేషన్ నిర్వహించిన ఎం ఆర్ పల్లి పోలీస్ లు.తనిఖీల్లో భాగంగా అనుమానిత వ్యక్తులు, అనుమానిత వాహనాలు, అనుమానాస్పద వస్తువులు పై ప్రత్యేక తనిఖీలు చేపట్టబడినవి. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అక్రమ కార్యకలాపాలు, నేరచరిత్ర ఉన్న వ్యక్తుల సమాచారం, చట్టవిరుద్ధమైన సామాగ్రి వంటి అంశాలను పరిశీలించడం జరిగింది.అందులో భాగంగా తిరుపతి రూరల్ సీఐ టీ.చిన్ని గోవిందు ,SI రామ కృష్ణ, ఎస్సై సైక్ వాలి,పోలీస్ సిబ్బంది 20 మంది,12మంది స్పెషల్ టీమ్స్‌పాల్గొని తనిఖీలు నిర్వహించారు.

## రెండు లక్షల రుణమాఫీపై మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం



**మనప్రజాప్రతినిధి అక్బర్ పేట్ భూంపల్లి:**సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఎన్ వైయాదవ్రెండు రెండు లక్షల రుణమాఫీపై మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పడంతో పూర్తిగా విఫలంమైందని బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఎన్ వై యాదవ్ అన్నారు. ఆదివారం ఉమ్మడి మిరుదొడ్డి మండల పరిదిలోని మోతె గ్రామంలో ఎర్పాటు చెసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. అధికారం లేనప్పుడు అప్పున్న ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చెస్తామని చెప్పి అధికారం చేపట్టిన తరువాత కొంతమంది రైతులకు మాత్రం రుణమాఫీ చేసి. రుణమాఫీ చెసినం అంటూ గొప్పలు చెప్పడం తప్ప. రైతులకు రుణమాఫీ చెయ్యడంలో పూర్తిగా విఫలం అయ్యిందన్నారు. వెంటనే ఇచ్చిన మాట ప్రకారం ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చెయ్యాలని. రెండు లక్షల పైన ఉంటే రైతులు మిగతా డబ్బులు కట్టుకుంటారని తెలిపారు. ఇచ్చిన మాట తప్పి చరిత్ర హినులుగా మిగులుతారో లేక వెంటనే రుణమాఫీ చేసి మాట నిలబెట్టు కుంటారో అని మండిపడ్డారు. లేని యెడల రానున్న ఎన్నికల్లో రైతుల సత్తా ఎంటో చూపిస్తారని తెలిపారు.

## దేశంలోనే మొదటి సారిగా బీసీ కుల గణన





**ఎస్సీల వర్గీకరణ చారిత్రక నిర్ణయం**
**అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు,మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్**
**మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్,**
**ఉప మేయర్ శ్రీనివాస్ గుప్త**

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్ :**మేడ్చల్ నియోజకవర్గం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ రోజ్ గార్డెన్ నుండి బాలాజీ నగర్ అంబేద్కర్ విగ్రహం వరకు జవహర్ నగర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ల బిల్లు,ఎస్సీ వర్గీకరణలకు చట్టబద్ధత కల్పించిన సందర్భంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిధిగా తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొని మహనీయుల విగ్రహాలతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో జాహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నాయకులు గోనే మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు శంకర్ గౌడ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినయ్ కుమార్,మహిళ అధ్యక్షురాలు విజయ,సదానంద్, మాజీ కార్పొరేటర్లు కంటెస్టెంట్ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు,యూత్ కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐపీఎల్ బెట్టింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**జి.యుగంధర్ రెడ్డి ఎస్ ఐ,పెద్దమందడి.**



**వనపర్తి జిల్లా 23మన ప్రజా ప్రతినిధి:**యువత బెట్టింగ్ కు దూరంగా ఉండాలనీ పెద్దమందడి సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ జి.యుగంధర్ రెడ్డి ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతు, ఐపీఎల్ బెట్టింగ్ అనేది చట్ట విరుద్ధం. ఇది ఆర్థికంగా, సామాజికంగా కుటుంబ జీవితాలను నాశనం చేస్తుంది. ఇక బెట్టింగ్ మ్యాచ్ లు ప్రారంభమైనవి. వీటిని అదునుగా చూసుకొని కొందరు స్వార్థపరులు, చెడు నడత గల వ్యక్తులు క్రికెట్ బెట్టింగ్ లకు తెర లేపే అవకాశం ఉంది. బెట్టింగ్ లకు బలి అవుతున్న వారిలో ఎక్కువ శాతం యువతే వుంటున్నారని వారు అన్నారు. ఈ బెట్టింగ్ సమయంలో సులభంగా అధిక నగదును అర్జించ వచ్చునని యువత ఆశ చూపుతూ బెట్టింగ్ ఊబిలో దించుతారన్నారు. ఒక్క సారి బెట్టింగ్ కి బానిస అయితే వాటి నుంచి బైటకు రావటం కష్టతరం అవుతుందన్నారు. బెట్టింగ్ లో ఒక్కసారి ఆదాయం వచ్చిన పలు మార్లు నష్టపోవడం జరుగుతుందన్నారు. ఆ నష్టాలను భర్తీ చేసుకోవడం కోసం, చేసిన అప్పు కట్టడానికి యువత దారి తప్పుతూ దొంగతనాలు, ఇతర మోసాలకు పాల్పడటం ప్రారంభిస్తారు. ఇతర నేరాలకు పాల్పడుతూ వారి బంగారు భవిష్యత్ అంధకారంలోకి నెట్టి ఏం చేయాలో తెలియని అగమ్య గోచరంగా వారి జీవితాలు తయారవుతాయి.కాబట్టి బెట్టింగ్ అనేది ఒక పెను భూతం లాంటిది. ఆశ చూపి అంధ పాతాళంలోకి నెట్టేస్తుంది. యువత బెట్టింగ్ కు బలి కాకుండా అప్రమత్తంగా ఉండాలని వారు అన్నారు. క్రికెట్ మ్యాచ్ లు కేవలం వినోదం, ఆనందం, కోసమే చూడాలి. యువత, విద్యార్థులు ఇప్పుడు పరీక్షల సమయం. కావున చదువు పై దృష్టి సారించాలని ఎస్.ఐ సూచించారు. మండల వ్యాప్తంగా బెట్టింగ్ పై నిఘా నేత్రాలు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. కావున బెట్టింగ్, పరీక్షల సమయం పిల్లల పై వారి తల్లిదండ్రులు కూడా ఒక కన్నేసి వుంచాలనీ వారు తెలిపారు. పోలీసులు, నిఘా నేత్రాలు మండల వ్యాప్తంగా బెట్టింగ్ రాజాల పై పెద్దమందడి పోలీసు శాఖ నిఘా ఏర్పాటు ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామాలలో బెట్టింగ్ జరిగినట్లయితే వారి వివరాలు 100 కి, లేదా, లేదా, స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలపగలరు. వివరాలు గోప్యంగా ఉంచబడును. బెట్టింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తిసుకోబడునని పెద్దమందడి సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ జి.యుగంధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా ఎంపీ రఘునందన్ రావు జన్మదిన వేడుకలు





**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :**మెదక్ ఎంపీ రఘునందన్ రావు జన్మదిన వేడుకలను ఆదివారం దుద్దెడ గ్రామంలో బిజెపి కొండపాక మండల అధ్యక్షులు నీలం సత్యం ఆధ్వర్యంలో స్వయంభు లింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయం ముందు కేక్ కట్ చేసి స్వీట్ పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నామన్నారు. ఆయన వెంట బీజేపీ నాయకులు ఉన్నారు.

## శ్రీశైలానికి తరలి వస్తున్న కన్నడ భక్తులు

**ఎండను లెక్కచేయకుండా పాదయాత్ర**





**శ్రీశైలం మార్చి 23 (మన ప్రజా ప్రతినిధి ):**ఏపీలోని నంద్యాల జిల్లా శ్రీశైల మహాక్షేత్రంలో కన్నడ భక్తుల రద్దీ భారీగా పెరిగింది.ఈ నెల 27 నుంచి శ్రీశైలంలో ఉ గాది మహోత్సవాలు ప్రారం భం కానున్నాయి. దీంతో కన్నడ భక్తుల తాకిడి క్రమ క్రమంగా పెరుగుతోంది. ఎండను సైతం లెక్కచేయకుండా కర్ణాటక, మహారాష్ట్ర భక్తులు నల్లమల అడవుల గుండా పాదయాత్ర చేసుకుం టూ వస్తున్నారు. బేలూటీ, నా గులూటీ, భీముని కొలను మీదుగా నల్లమల కొండల్లో కఠోర మైన పాదయాత్ర సాగిస్తున్నారు. మార్గంమధ్యలో అడవిలోనే భక్తులు సేద తీరుతున్నారు. కైలాస ద్వారం, హటకేశ్వరం,సాక్షి గణపతి వద్ద భక్తులకు అన్నదానం. అల్పాహారం అందజేస్తున్నారు. కన్నడ యువకులు కాళ్లకు చక్రాలు కట్టుకుని కాలినడ కన వస్తూ ఆకట్టుకుంటున్నారు. దర్శనం ముగిసిన తరువాత భక్తులు తమ ప్రాంతాలకు తిరుగుముఖం పడుతున్నారు.

# మన జాతి హీరో సర్దార్ భగత్ సింగ్

**భగత్ సింగ్ వర్ధంతి సభలో సూర్యాపేట ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను వ్యాఖ్య**

**నేరేడుచర్ల( మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):**బాంబులతో బంతులాడుకున్న మన జాతి హీరో సర్దార్ భగత్ సింగ్ అని ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను అన్నారు ఆదివారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన సర్దార్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్దేవ్ ల 94 వ వర్ధంతి సభలు జరిపిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవుల జయంతులు వర్ధంతిలు జరపడంతో పాటు వారి ఆలోచనలను అధ్యయనం చేయడానికి యువత ముందుకు రావాలని దోపిడీ... పీడన .అణచివేత దాడులు అవమానాలు రాజకీయ దోపిడిని ప్రజలు



ప్రజాస్వామ్యవాదులు విద్యార్థులు మేధావులు పౌర సమాజం తాడిత పీడిత అణగారిన సబ్బండ వర్గాల ప్రజలు అన్ని రకాల హింసలను దోపిడిని వ్యతిరేకించాలని అదే భగత్ సింగ్ కు ఇచ్చే ఘనమైన నివాళిఅని ఆయన అన్నారు. 23 సంవత్సరాల నూనూ గు మీసాల వయస్సులో దేశ స్వతంత్రం కోసం ఉరి కొయ్యను ముద్దాడిన సర్దార్ భగత్ సింగ్ స్ఫూర్తితో యువత దేశ సమైక్యత కు-సమగ్రతకు అంకితం కావాలని, యువత సామాజిక బాధ్యత గుర్తెరిగి మసలుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలలను పేదల దరిచేరేందుకు యువత ప్రజలకు ప్రభుత్వా నికి వారధిగా నిలవాలని ఆయన ఉద్బోధించారు కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు కొమ్మరాజు వెంకట్, పార్తనబోయిన విజయ్ కుమార్, యరమాద శేఖర్ ఒగ్గ సైదులు శ్రీనివాసాచారి పొన్నం వేణు దీకొండ మహేష్ పాల్గొన్నారు

# భగత్ సింగ్ కు ఘన నివాళు లు అర్పించిన బీసీ హక్కుల సాధన సమితి

**పాలక వీడు (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక):**పాలక వీడు మండల కేంద్రంలో సర్దార్ భగత్ సింగ్,,రాజ్ గురు,, సుఖదేవ్ లకు వారి 94 వ వర్ధంతి సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ఘన నివాళులర్పించారు.. మండల కేంద్రంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసే అనంతరం ఆయన మాట్లాడుతూ.... దేశ స్వాతంత్రం కోసం అలుపెరుగని పోరాటం చేసి చిన్న వయసులోనే ఉరి కొయ్యను ముద్దాడిన భగత్ సింగ్ సుఖదేవ్ రాజ్ గురు అని వారి త్యాగాలను.... పోరాటాలను స్మరించుకొని వాళ్ళని ఆదర్శంగా వారి ఆశయ సాధన కోసం నేటి యువత అంకితం కావాలని ఆయన కోరారు. దేశం కోసం విరోచితంగా పోరాడి వీరమరణం పొందిన పోరాట యోధులని, వారు చేసిన త్యాగాలను తలచుకుంటే వారి పేరు వింటే రక్తం గర్వంతో ఉప్పొంగుతుంది అని వారి ఆలోచనలు,ఆశయాలు, ఆవేశం ఎంతో మంది యువతకు ఆనాడు స్ఫూర్తిదాయంగా



నిలిచాయని, గొప్ప విప్లవకారులుగా స్వాతంత్ర సమరయోధులు గా చరిత్రలో నిలిచిపోయే ధీరులు గా వినతి కేక్కారని 1931 మార్చి 23వ తేదీన రాత్రి 7:30 గంటలకు హుసైన్ వాలా జైల్లో బ్రిటిష్ పాలకులు వారిని ఉరితీసారని మరణం వారి ముందు కనిపిస్తున్నప్పటికీవారు అధైర్యపడలేదని చిరునవ్వుతోనే మర ణాన్ని కౌగిలించుకుని దేశ స్వతంత్రం కొరకు ప్రాణాలను త్యాగం చేశారని చనిపోయే ముందు మేము జీవితాన్ని ప్రేమిస్తాం,మరణాన్ని ప్రేమిస్తా ము. మేము మరణించి ఎర్రపూల వనంలో పువ్వు లమై పూస్తాం నిప్పు రవ్వల మీద నిదురి స్తాం, ,ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ వారు నినదించి ఆత్మార్పణ చేశారని ఆయన అన్నారు కార్యక్ర మంలో బీసీ విద్యార్థి సమాఖ్య జిల్లా నాయకులు కొమ్మరాజు వెంకట్, పి ప్రసాద్ కిరణ్, చరణ్ గుజ్జుల సైదిరెడ్డి ధీరావత్ బాబు పాల్గొన్నారు

# పెనుప్రమాదంలో హిమానీనదాలు

మంచినీటి ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడానికి, జలవనరుల స్థిరనిర్వహణ కోసం 32వ ప్రపంచ నీటి దినోత్సవాన్ని 'హిమానీనద సంరక్షణ' ఇతివృత్తంతో నేడు నిర్వహించుకుంటున్నాం. 1993 నుంచి ఐక్యరాజ్యసమితి ఏటా మార్చి 22వ తేదీన ప్రపంచ నీటి దినోత్సవాన్ని నిర్వహిస్తున్నది. పది శాతానికి పైగా ప్రపంచ భూభాగాన్ని కప్పి ఉంచిన హిమానీనదాలు, మానవాళి మనుగడకు అత్యంత ఆవశ్యకమైన మంచినీటిని అందించే ప్రధాన వనరులు. నిరంతరం కురిసే మంచు కాలక్రమేణా మందపాటి మంచుపలకంగా మారి, తన బరువు కారణంగా కిందకు జారుతూ, పారే నదులుగా మారుతాయి. ఆస్ట్రేలియాలో మినహా, అన్ని భూఖండాలలో వున్న హిమానీనదాలు వాతావరణ మార్పులకు గురై, కుంచించుకుపోతూ, ప్రాణుల మనుగడకు సవాలు విసురుతున్నాయి. విలుప్తమైన వాటిని కూడా పరిగణిస్తే, ప్రపంచంలో రమారమి రెండు లక్షల చిన్న, పెద్ద హిమానీనదాలు వున్నాయి. వీటిలో సింహభాగం భూగోళానికి ఉత్తర, దక్షిణ ధ్రువాలలోని ఆర్కిటిక్, అంటార్కిటికా ఖండాలలో 130-170 చదరపు కిలోమీటర్లలో విస్తరించిన ఖండాంతర హిమానీనదాలు వున్నాయి. మిగిలినవి దాదాపు లక్ష చదరపు కిలోమీటర్లలో విస్తరించి హిందూకుష్ హిమాలయ ప్రాంతంలో వున్నాయి. ధృవప్రాంతాలకు వెలుపల ఎక్కువ మొత్తంలో మంచు, మంచుపలకలూ ఉన్నందున ఈ ప్రాంతం మూడో ధ్రువంగా గుర్తింపు పొందింది.మూడో ధ్రువంలో భాగమైన ఆఫ్ఘనిస్తాన్, పాకిస్థాన్, తజకిస్తాన్ దేశాల పరిధిలోని హిందూకుష్ పర్వతాలలో, భూటాన్, చైనా, భారత్, నేపాల్, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్ దేశాలలోని హిమాలయ పర్వత ప్రాంతాలలో కలిపి దాదాపు 46 వేల హిమానీనదాలు వున్నాయి. ఎనిమిది వేల మీటర్లకు పైగా వున్న 14 శిఖరాలలోని హిమానీనదాలు సింధు, గంగ, బ్రహ్మపుత్ర వంటి పది ప్రధాన నదులకు జీవం పోస్తూ అత్యధిక జనాభా గల దేశాలలో పర్యావరణానికి ఊతమిస్తు న్నాయి. ధ్రువ ప్రాంతాలకు వెలుపల, అధికంగా ఏడు వేల హిమానీనదాలు కలిగివున్న దేశంగా పాకిస్థాన్ నిలుస్తోంది. భారత్ విషయానికి వస్తే, ధ్రువ ప్రాంతాలకు ఆవల 78 కి.మీ. పొడవున్న సియాచిన్ రెండో అతిపెద్ద హిమానీనదం. ఇది కాకుండా, గంగ నది జన్మస్థానం గంగోత్రి, మిలన్, జెము, పిండారీ వంటి ప్రముఖ హిమానీనదాలు దేశంలో వున్నాయి. వాతావరణ మార్పులతో, హిందూకుష్ హిమాలయ ప్రాంతంలోని హిమానీనదాలు ద్విగుణీకృత వేగంతో కరుగుతున్నాయి. పదేళ్ల క్రితం, లద్దాఖ్‌లోని లేహ్ జిల్లాలో కులుం గ్రామం ఇల్లూ వాకిలి వదిలి సమీపంలోని లేహ్-మనాలి జాతీయ రహదారి మీది ఉప్షి గ్రామంలో ఉపాధికి వలస వెళ్ళింది. తమ గ్రామం యావత్తూ ఆధారపడిన హిమానీనది కరిగిపోవడం, ఏడాదికేడాది తగ్గు ముఖం పట్టిన మంచు మొత్తం ఇరవై కుటుంబాలకు తాగునీరు, సాగునీరు లేకుండా చేయడమే దీనికి కారణం. మారుతున్న వాతావరణ పరిస్థితులు, పెరిగిన ఉష్ణోగ్రతలు పర్వత ప్రాంతాల లో శరదృతువు మంచును వసంత ఋతువులో నీటిగా వాడుకునే పరిస్థితిని క్రమంగా మారుస్తున్నాయి.లద్దాఖ్‌లో పద్మశ్రీ చెవ్వాన్గ్ నోర్ఫెల్ పర్వతపువాలులో చేపట్టిన కృత్రిమ హిమానీనదాల నిర్మాణం, లేదా రామన్ మెగసెసే అవార్డు గ్రహీత, పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ ఏటా శీతాకాలంలో నిర్మిస్తున్న హిమాస్థూపాలు అక్కడ చేజారుతున్న పరిస్థితిని అవగతం చేస్తున్నాయి. ఇది కేవలం కులుం గ్రామ కథ కాదు, హిమాలయ సానువుల్లో వున్న ప్రతి గ్రామం ఎదుర్కొంటున్న సవాలే. హిమాలయాల పర్యావరణాన్ని కాపాడే ఉద్యమంలో భాగంగా సోనమ్ వాంగ్‌చుక్ గత నెలలో ఖర్దుంగ్ లా పాస్ దగ్గర కరుగుతున్న హిమానీనద భాగాన్ని (ట్రావెలింగ్ గ్లేసియర్) ఐక్యరాజ్య సమితి ముఖ్య కార్యాలయంలో పర్యావరణ కార్యక్రమ అధికారి జమీల్ అహ్మద్‌కి అందజేసి హిమాలయ ప్రాంత ప్రజలు ఎదుర్కోనున్న మనుగడ సమస్యను, హిమానీనద సంరక్షణ ఆవశ్యకతను నొక్కి చెప్పారు. భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) 1984-2023 మధ్య హిమాలయ నదీ పరీవాహక ప్రాంతాలలో సేకరించిన వివరాల విశ్లేషణలో, పది హెక్టార్ల విస్తీర్ణం పైబడిన 2431 హిమానదీయ సరస్సులలో 676 సరస్సుల విస్తీర్ణం రెట్టింపయింది. ఇందులో 130 భారత్ పరిధిలోనివే. దీనర్థం, మంచు కరిగి నదుల ద్వారా సముద్రాలలో కలిసి, సముద్రాల మట్టం పెంచడం, తద్వారా తీర ప్రాంతాలను ముంచడం. ఇది దీర్ఘకాల ప్రమాదమైతే, హిమానదీయ సరస్సులు కట్టలు తెగి (గ్లేషియల్ లేక్ అవుట్ బరస్ట్ ఫ్లడ్స్) 2013 కేదార్‌నాథ్ వరదల వంటి ప్రమాదాలూ పొంచి ఉన్నాయి. క్రమరీతిలో నీటి లభ్యత లేకపోతే, గంగ వంటి జీవనదులు కాస్తా కాలానుగుణ నదులుగా మారే ప్రమాదం వున్నది.జాతీయ ధ్రువ, మహాసముద్ర పరిశోధన కేంద్రం (ఎన్‌సిపిఓఆర్) హిమాచల్ ప్రదేశ్‌లోని లాహౌల్ స్పితీలోని చంద్రబేసిన్‌లో జరిపిన పరిశోధనలో 2013-2021 మధ్య హిమ ప్రాంతానికి ఆరు శాతం మేరకు నష్టం వాటిల్లినట్టు తెలిసింది. గంగ, బ్రహ్మపుత్ర నదీ వ్యవస్థలకు దాదాపు సగం నీరు హిమానీనదాలు కరిగిన నీటి ద్వారానే లభ్యమవుతుంది. అయితే, క్రమంగా తగ్గుతున్న హిమానీనదాలు, నేరుగా ఆయా పరీవాహక ప్రాంతాలలోని వ్యవసాయం, పరిశ్రమలు, గృహ అవసరాల నీటి లభ్యతను తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. విలుప్తమవుతున్న హిమానీనదాలు ,హిమాలయాల్లోని కులుం వంటి గ్రామాలను ఇప్పటికే ప్రమాదంలో పడేశాయి. హిమాలయాలను ప్రభావితం చేసే అన్ని అంశాలను సమగ్రంగా అధ్యయనం చేసి తక్షణమే దిద్దుబాటు చర్యలను తీసుకుంటేనే దశాబ్దాల నిర్లక్ష్యం వల్ల జరిగిన నష్టాన్ని ప్రస్తుతానికి అరికట్టగలం. హిమాలయాలకు అయిన గాయం మానడానికి అవి ఏర్పడడానికి పట్టినంత సమయం పడుతుంది. ఇది ఒక ప్రభుత్వమో, దేశమో చేయగల కార్యం కాదు. సమష్టిగా మానవాళి తమ మనుగడ కోసం,తమ జీవన శైలిని మార్చుకోవాల్సిన అవసరాన్ని గుర్తించాలి. ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా హిమానీనద సంరక్షణ కోసం ప్రతిజ్ఞ చేయాలి

# పురాణాల్లోని ఈ అమ్మ పాత్రలు ఎప్పటికీ ఆదర్శమే!



అమ్మను మించిన దైవం లేదు. అవును ప్రతి ఒక్కరికీ అమ్మే ఆది గురువు. పుట్టిన తర్వాత పిల్లలు నేర్చుకునే మొదటి భాష అమ్మ. అమ్మ పొత్తిళ్లలోనే శిశువుకు విద్యాభ్యాసం మొదలవుతుంది.అమ్మ ఈ పదం వినడానికే ఎంతో కమ్మగా ఉంటుంది. అమ్మ ఓ అనురాగంఅమే ఓ అపురూపం. అమ్మా అని పిలుపించుకోడానికి ఎంతో మంది మహిళలు తహతహలాడిపోతారు. అమ్మ గురించి చెప్పడానికి ఈ ప్రపంచంలో భాష సరిపోదు. పిల్లల రక్షణ కోసం సైనికుడిగా, అవసరాల్లో స్నేహితుడిగా, కష్టాల్లో కంచుకవచంగా ఉంటుంది. అలాగే హిందూ పురాణాల్లోనూ చాలా మంది అమ్మలు తమ పిల్లల కోసం అనేక త్యాగాలు చేసిన సందర్భాలు ఉన్నాయి. హిడంబి, శృతకీర్తి, కర్ణుడిని పెంచిన తల్లి రాధ, సీత లాంటి వాళ్లు నేటి అమ్మలకు ఆదర్శంగా నిలిచారు.ఎవరి సహాయం లేకుండా ఘటోత్కచుని పెంచిన హిండంబి నేటి తల్లుల కు ఓ ఆదర్శం. దుర్యోధునుడి కుట్ర నుంచి తప్పించుకుని అడవిలోకి చేరిన పాండవులను హిడింబాసురుడు సంహరించడానికి ప్రయత్నించి భీముడి చేతిలో మరణించాడు. అతడి సోదరి హిడింబి మాత్రం భీముడిని ప్రేమిస్తుంది. రాక్షస స్త్రీ అయిన హిడంబి ప్రేమను భీముడు అంగీకరించిన తర్వాత ఆమె జీవన విధానమే మారిపోయింది. వివాహం తర్వాత కొద్ది రోజులే కలిసున్న భీముడు అక్కడ నుంచి వెళ్లిపోయాడు. కొన్ని రోజుల తర్వాత ఘటోత్కచుడికి జన్మనిచ్చిన హిడంబి అతడికి యుద్ధ తంత్రాలు, ఆయుధాల ప్రయోగించే విధానాన్ని ఎవరి సాయం తీసుకోకుండా నేర్పించి పరాక్రమవంతుడైన యోధుడిగా తీర్చిద్దింది. మహాభారతంలో ఈమె పాత్ర చిన్నదైనా తన కుమారుడికి మంచి తల్లిగా, గురువుగా, సంరక్షకురాలిగా నిలిచింది.శిశుపాలుని తల్లి శృతకీర్తి గురించి మహాభారతంలోని సభా పర్వంలో తెలియజేశారు. శిశుపాలుడు జన్మించినప్పుడు వికృత రూపం చూసి అందరూ భయపడ్డారు. అతడి మూడు నేత్రాలు, నాలుగు చేతులతో భయంకరంగా ఉండేవాడు. అయితే శృతకీర్తి మాత్రం అతడి పట్ల అవిభాజ్యమైన ప్రేమను కురిపించింది. ఒకరోజు శిశుపాలుడిని కృష్ణుడు తన ఒడిలోకి తీసుకున్నప్పుడు అతడి వికృత రూపం అదృశ్యమవుతుంది. కానీ శిశుపాలుడు తన ప్రవర్తనతో కృష్ణుడిని అవమానించినప్పుడు శృతకీర్తి తన బిడ్డను క్షమించమని కోరుతుంది. అయితే 100 తప్పులు వరకు ఎలాంటి శిక్ష ఉండదని ఆమెకు అభయమిచ్చాడు. తల్లి అభ్యర్థన వల్ల శిశుపాలుడు బలవంతుడిగా మారాడు.కర్ణుడి పెంపుడు తల్లి రాధ కూడా నేటి తరానికి ఆదర్శం. సంతానం కోసం ఎదురుచూస్తున్న రాధకు నదిలో కొట్టుకుపోతూ దొరికిన బాలుడే కర్ణుడు. అందుకే కర్ణుడిని రాధేయుడు అంటారు. దుర్యోధనుడితో స్నేహం మొదలైన తర్వాత ద్రోణాచార్యుడు కర్ణుడిగా నామకరనం చేశాడు.జమదగ్ని భార్య రేణుక పరశురాముడికి తల్లి కూడా. తన తండ్రి జమదగ్ని ఆజ్ఞ ప్రకారం పరుశురాముడు రేణుకకు శిరచ్ఛేదనం చేశాడు. కొడుకు చేతిలో ఆమె ఆనందంగా ప్రాణాలు వదలింది.ద్రౌపది, పాండవులకు పుట్టినవాళ్లే ఉప పాండవులు. అయితే వీళ్లంతా కురుక్షేత్ర యుద్ధంలో మరణించారు. ద్రౌపది మాత్రం వీరిని విలువలతో పెంచింది. అంతే కాదు సుభద్రార్జునుల కొడుకు అభిమన్యుడు అంటే ద్రౌపదికి అమితమైన ప్రేమ.హిందూ పురాణాల్లో కృష్ణుడిని పెంచిన తల్లి యశోధకు ప్రత్యేక స్థానం ఉంది. కొడుకు తప్పుచేసినప్పుడు దండించడం, తర్వాత అపారమైన ప్రేమతో అతడిని ఓదార్చడంలో యశోధ విలక్షణ శైలిని ప్రదర్శించింది.

## షుగర్ ఉందా..? అయితే ఈ పండ్లను నిరభ్యంతరంగా తినవచ్చు.. షుగర్ కంట్రోల్ అవుతుంది..

ప్రస్తుత తరుణంలో చాలా మంది టైప్ 2 డయాబెటిస్ బారిన పడుతున్నారు. చాలా మందికి వంశ పారంపర్యంగా కూడా షుగర్ వస్తోంది. దీన్ని టైప్ 1 డయాబెటిస్‌గా చెబుతున్నారు. టైప్ 1 డయాబెటిస్ వస్తే క్లోమగ్రంథి అసలు పనిచేయదు. ప్రస్తుత తరుణంలో చాలా మంది టైప్ 2 డయాబెటిస్ బారిన పడుతున్నారు. చాలా మందికి వంశ పారంపర్యంగా కూడా షుగర్ వస్తోంది. దీన్ని టైప్ 1 డయాబెటిస్‌గా చెబుతున్నారు. టైప్ 1 డయాబెటిస్ వస్తే క్లోమగ్రంథి అసలు పనిచేయదు. దీంతో ఇన్సులిన్‌ను ఇంజెక్షన్ రూపంలో తీసుకోవాల్సి ఉంటుంది. టైప్ 2 డయాబెటిస్ అనేది అస్తవ్యస్తమైన జీవన విధానం వల్ల వస్తుంది. ప్రస్తుతం చాలా మంది చిన్న వయస్సులోనే టైప్ 2 డయాబెటిస్ బారిన పడుతున్నారు. అయితే డయాబెటిస్ వస్తే ఆహారం విషయంలో చాలా మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే షుగర్ ఉన్నవారు ఏ పండ్లను తినాలి.. అని ఆలోచిస్తుంటారు. అయితే కొన్ని రకాల పండ్లను డయాబెటిస్ ఉన్నవారు తింటే ఎంతో మేలు జరుగుతుంది. ఆ పండ్లు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**కివి..ఎ:**షుగర్ ఉన్నవారికి కివి పండ్లు ఎంతో మేలు చేస్తాయి. పరిశోధనలు చెబుతున్న ప్రకారం కివి పండ్లను తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. డయాబెటిస్ ఉన్నవారు రోజూ ఒక కివి పండును తింటే షుగర్ లెవల్స్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు. కివి పండ్లు మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఎంతో మేలు చేస్తాయి. అలాగే షుగర్ ఉన్నవారు రోజూ నేరేడు పండ్లను కూడా తినాలి. ఈ సీజన్‌లో ఈ పండ్లు మనకు అధికంగా లభిస్తాయి. కనుక సీజన్‌లో లభించే ఈ పండ్లను మిస్ చేసుకోకుండా తినాలి. నేరేడు పండ్లలో ఉండే సమ్మేళనాలు షుగర్‌ను సమర్థవంతంగా తగ్గిస్తాయి. అయితే షుగర్ తగ్గేందుకు నేరేడు విత్తనాలను కూడా తీసుకోవచ్చు. వీటి పొడి మనకు మార్కెట్‌లో లభిస్తుంది. దీన్ని ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో ఒక టీస్పూన్ మోతాదులో కలిపి భోజనానికి 30 నిమిషాల ముందు రోజుకు 2 పూటలా తీసుకుంటే షుగర్‌ను కంట్రోల్ చేయవచ్చు. ఈ చిట్కా షుగర్‌కు బాగా పనిచేస్తుంది.

**నేరేడు పండ్లు.:**ఇక తెల్ల నేరేడు పండ్లు కూడా మనకు లభిస్తాయి.వీటిని కూడా తినవచ్చు.ఇవి ఎక్కువగా మనకు సూపర్ మార్కెట్‌లలో అందుబాటులో ఉంటాయి. ఇవి సాధారణ నేరేడు పండ్ల జాతికి చెందినవే. అందువల్ల ఈ పండ్లను తింటున్నా కూడా షుగర్‌ను తగ్గించుకోవచ్చు. అలాగే స్టార్ ఫ్రూట్‌ను తింటున్నా కూడా షుగర్ అదుపులో ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారికి స్టార్ ఫ్రూట్ ఎంతోమేలు చేస్తుంది.ఇవి చూసేందుకు ఆకుపచ్చ,పసుపు రంగు కలిసిన కలర్‌లో ఉంటాయి.నక్షత్రాల మాదిరిగా కనిపిస్తాయి.వీటిని తింటున్నా ఎంతోమేలు జరుగుతుంది. అలాగే డయాబెటిస్ ఉన్నవారు జామకాయలను కూడా రోజూ తినాలి.జామ కాయల్లో విటమిన్లు ఎ,సిల తోపాటు యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి.ఇవి షుగర్ లెవల్స్‌ను తగ్గించి డయా బెటిస్ అదుపులో ఉండేలా చేస్తాయి.జామకాయలను రోజూ తింటుంటే ఎంతోమేలు జరుగుతుంది.

**చెర్రీలు..:**చెర్రీ పండ్లు కూడా షుగర్ ఉన్నవారికి మేలు చేస్తాయి. ఈ పండ్లు తియ్యగా ఉన్నప్పటికీ వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ తక్కువే. ఇవి డయాబెటిస్ వ్యాధిగ్రస్తులకు మంచి ఆహారంగా చెప్పవచ్చు. బెర్రీ పండ్లను తింటున్నా కూడా షుగర్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. స్ట్రాబెర్రీలు, రాస్ప్ బెర్రీలు, క్రాన్ బెర్రీలను తింటే షుగర్ సమర్థవంతంగా అదుపులో ఉంటుంది. పైనాపిల్ కూడా డయాబెటిస్ వ్యాధిగ్రస్తులకు మేలు చేస్తుంది. ఇది జీర్ణ వ్యవస్థను శుభ్రంగా ఉంచుతుంది. పైనాపిల్ పండ్లలో యాంటీ వైరల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పులు, వాపులను తగ్గించడంతోపాటు షుగర్ ను అదుపు చేయడంలో చక్కగా పనిచేస్తాయి. ఇలా పలు రకాల పండ్లను ఆహారంలో భాగం చేసుకుంటే షుగర్‌ను అదుపు చేయవచ్చు. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. అలాగే ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి.

## ప్రతీ రోజూ అరటి పండు తింటే జరిగేది ఇదే..

సీజన్‌లతో సంబంధం లేకుండా దొరికే పండు ఏదైనా ఉంది అంటే అది కచ్చితంగా అరటి పండే. తక్కువ ధరకు దొరికే అరటి పండు కారణంగా చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ప్రతీ రోజు ఒక పండు తింటే చాలా సమస్యలు తీరిపోతాయి.రాజు పేదా తేడా లేకుండా.. ప్రపంచం ఈ మూల నుంచి ఆ మూల వరకు.. ఎవ్వరికైనా.. ఏ సీజన్‌లో అయినా అందుబాటులో ఉండే ఒకే ఒక పండు అరటిపండు. తక్కువ ధరకు దొరకటమే కాదు.. తక్కువ టైంలో ఎక్కువ శక్తిని ఇవ్వటంలో అరటిపండుకు సాటి లేదు. అలాంటి అరటిపండు కారణంగా ఆరోగ్య పరంగా మనకు చాలా లాభాలు ఉన్నాయి. అరటిపండులో ఉండే హై ఫైబర్, పొటాషియంతో పాటు మిగిలిన పోషకాలు మన శరీరానికి చాలా మేలు చేస్తాయి. రోజుకు కనీసం ఒక అరటిపండు తిన్నా చాలు.. ఆరోగ్యంగా ఉంటాము. అరటిపండు ఆరోగ్య ప్రయోజనాల గురించి చూసుకుంటే చాలానే ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనవి ఇవే..

**జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుంది:**అరటి పండులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఫైబర్ కారణంగా మన పేగుల పనితీరు మెరుగుపడుతుంది. జీర్ణ వ్యవస్థ కూడా ఆరోగ్యంగా ఉంటుంది. మలబద్దకంతో ఇబ్బందిపడేవాళ్లు రోజుకు ఒక అరటిపండు తింటే అంతా సెట్ అవుతుంది. ఫైబర్ బరువును అదుపులో ఉంచుకోవడానికి కూడా ఉపయోగపడుతుంది.

**గుండె పనితీరు మెరుగుపడుతుంది:**అరటిపండులో పొటాషియం పుష్కలంగా ఉంటుంది.ఆ పొటాషియం కారణంగా రక్తపోటు అదుపులో ఉంటుంది.తద్వారా గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

**తక్షణ శక్తి:**అరటి పండు తింటే మనకు వెంటనే శక్తి లభిస్తుంది. జిమ్ వర్కవుట్లు చేసే వాళ్లు ప్రీ వర్కవుట్ మీల్‌గా అరటిపండును తీసుకోవడం మంచి చాయిస్ అవుతుంది.

**మూడు మెరుగుపడుతుంది:**అరటి పండులో ఉండే ట్రిప్టోఫాన్ అనే అమినోయాసిడ్ కారణంగా మన శరీరంలో సెరోటనిన్ ఉత్పత్తి జరుగుతుంది. ఈ సెరోటనిన్ కారణంగా మనకు ఒత్తిడి నుంచి రిలీఫ్ దొరుకుతుంది.

**ఎముకల ఆరోగ్యం:**అరటిపండులో మెగ్నీషియం, మాంగనీస్ ఉంటాయి. వీటి కారణంగా ఎముకలు దృఢంగా తయారు అవుతాయి.

**చర్మం ఆరోగ్యంగా ఉంటుంది:**అరటి పండులో సీ విటమిన్ ఉంటుంది. సీ విటమిన్ కారణంగా కొల్లాజిన్ ఉత్పత్తి జరుగుతుంది. కొల్లాజిన్ కారణంగా మన చర్మం ఆరోగ్యంగా ఉంటుంది.

## భోజనం చేసేటప్పుడు నీళ్లు తాగడం తప్పా.. డాక్టర్లు ఏం చెబుతున్నారు..

భోజనం చేసేటప్పుడు నీళ్లు తాగకూడదని చాలామంది తరచూచెప్తూ ఉంటారు.చెప్పడమే కాదు. పాటిస్తారు కూడా. ఇంతకీ ఈ అలవాటు సరైనదేనా? తినేటప్పుడు నీళ్లు తాగాలా? వద్దా? దీని పై డాక్టర్లు ఏమని చెబుతున్నారు.భోజనం మధ్యలో గొంతు పట్టుకుపోయినట్లు అనిపించినా దాహం వేసినా తినడం పూర్తయ్యేవరకూ నీళ్లు తాగద్దని స్ట్రిక్ రూల్స్ పాటిస్తుంటారు చాలామంది ప్రజలు. నిజానికి ఆహారం తీసుకునేటప్పుడు నీళ్లు తాగడం పెద్ద తప్పు కాదని చాలా తక్కువ మందికే తెలుసు.అయితే,ఇందుకు కొన్ని నియమాలు ఉన్నాయి.ఈ కింది జాగ్రత్తలు పాటించి ఆహారంతో పాటు నీళ్లు తీసుకున్నా అదేం పెద్ద నేరంకాదని అంటున్నారు వైద్య నిపుణులు.

**భోజనానికి ముందు, తర్వాత నీళ్లు తాగొచ్చా..**

ఆహారం తినే ముందు, తిన్న తర్వాత , భోజనం చేసే సమయంలో నీరు తాగే విషయంలో అనేక నియమాలు ఉన్నాయి. ఉదాహరణకు, ఆహారం తినడానికి కనీసం అరగంట ముందు నీరు తాగాలి. తినే ముందు నీరు తాగితే ఆహారం సరిగ్గా జీర్ణం కాదు.అదే సమయంలో ఆహారం తీసుకున్న వెంటనే నీరు తాగడం కూడా సరైన పద్ధతి కాదు. ఈ అలవాటు జీర్ణక్రియను నెమ్మదింపజేయడమే కాకుండా శరీరంలో కఫం ఏర్పడి బరువు పెరగడానికి కారణమవుతుంది.

**ఆహారంతో పాటు నీరు ఎలా తాగాలి..**

ఆహారం తినే ముందు, తర్వాత నీరు తాగకూడదు. అదేవిధంగా భోజనం మధ్యలో కూడా. ఎవరైనా నీరు తాగాలని భావిస్తే ఖచ్చితంగా ఈ విషయాలను గుర్తుంచుకోండి. అప్పుడు ఎటువంటి హాని ఉండదు.

**భోజనం చేసేటప్పుడు నీరు అవసరం అనిపిస్తే వెంటనే నీరు త్రాగాలి.**

చాలాసార్లు ఆహారం గొంతులో ఇరుక్కుపోతుంది. అలాంటి సమయంలో తప్పనిసరిగా నీళ్లు తాగాలి. అప్పుడే ఆహారం సులభంగా గొంతులోకి దిగుతుంది.మీరు నీళ్లు తాగినప్పుడల్లా గుటకలు వేసి తాగండి. ఇలా చేస్తే కడుపు ఉబ్బరం సమస్య తలెత్తదు. అలా కాకుండా ఒకేసారి ఎక్కువ నీరు తాగితే అపానవాయువు సమస్య వస్తుంది.అన్నం తినే సమయంలో దాహమేస్తే గోరువెచ్చని నీళ్లు తాగండి. మీ జీర్ణక్రియ మందగించకుండా ఉంటుంది.భోజనం మధ్యలో ఒకేసారి ఎక్కువ నీరు తాగడం మానుకోండి. ముద్దను పూర్తిగా మింగిన తర్వాతే ఒకటి లేదా రెండు గుక్కల నీళ్లు తాగండి. తేమ కారణంగా ఆహారం కూడా సులువుగా గొంతులోంచి కడుపులోకి జారుతుంది. జీర్ణక్రియకు కూడా ఎటువంటి ఆటంకం కలగదు.ఆహారంతో పాటు నీరు తాగేటప్పుడు వీళ్లు జాగ్రత్తగా ఉండాలి..పేగు సంబంధిత సమస్యలు, ఉబ్బరం, యాసిడ్ రిఫ్లక్స్ తో బాధపడేవారు అవసరమైన సమయంలో మాత్రమే భోజనం మధ్య నీరు సేవించాలి. వీలైనంత వరకూ పూర్తిగా నివారించడమే మంచిది.